ప్రజా రిపబ్లిక్

ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnol,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 01 సంచిక -300 పేజీలు - 04 వెల - 06/- సోమవారం 3 ఫిబ్రవరి 2025




# తప్పు చేసిన వాళ్లెవరూ తప్పించుకోలేరు...!!

## పుంగనూరు బహిరంగ సభలో నాగబాబు




- మేం వాళ్లకే భయపడలేదు... ఈ పెద్దిరెడ్డి ఎంత!: నాగబాబు
- పుంగనూరు నియోజకవర్గంలో జనసేన సభ
- సోమల గ్రామంలో జనంలోకి జనసేన సభ
- పెద్దిరెడ్డి కాదు... ఇంకే రెడ్డి వచ్చినా భయపడేది లేదంటూ వ్యాఖ్యలు
- పుంగనూరు ప్రజలను మోసగిస్తున్న పెద్దిరెడ్డి తక్షణమే రాజీనామా చేయాలి
- కూటమి ప్రభుత్వం అద్వితీయమైన పరిపాలన అందిస్తోంది
- వైసీపీ నాయకులు కళ్ళు మూసుకుని నిద్రపోతున్నట్టు నటిస్తున్నారు
- అధికారంలో ఉన్నప్పుడు అడ్డగోలుగా నోరు జారి... ఇప్పుడు కుంటి సాకులా..?
- సామాజిక వేదికలపై, ఇళ్ళల్లో కూర్చొని కాదు అసెంబ్లీకి వచ్చి మాట్లాడండి
- ఖనిజాలను దోచుకునే మాఫియా అంతు చూస్తానని
- ప్రధాని మోదీ కలికిరిలో చేసిన ప్రకటన త్వరలోనే అమలవుతుంది

2లో



## ప్రభుత్వాలు మారుతున్నా... గిరిజనుల తలరాతలు మారవా..?



4లో

గూడెం వాసులకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో అధికారుల నిర్లక్ష్యం

సమస్యల వలయంలో చెంచుగూడెం గిరిజనులు...

## ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలో ఆప్ విఫలమైంది

ఢిల్లీలో బీజేపీ అభ్యర్థుల తరపున చంద్రబాబు ఎన్నికల ప్రచారం...

ఆప్ పై ఘాటు విమర్శలు

ఫిబ్రవరి 5న ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు

హోరాహోరీగా ప్రచారం



ఢిల్లీ ఫిబ్రవరి 02(రిపబ్లిక్ న్యూస్): తెలుగు వారు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో చంద్రబాబు ప్రచారం ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఢిల్లీ చేరుకున్నారు. చంద్రబాబు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. ఆయన బీజేపీ అభ్యర్థుల తరపున ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఎయిర్ పోర్టులో ఆయనకు ఘనస్వాగతం లభించింది. ఢిల్లీలోని తన అధికారిక నివాసం 1 జన్ పథ్ కు వెళ్లిన చంద్రబాబు... మిగతాది 2లో...



## ఏపీకి బడ్జెట్ లో దక్కిన వాటా శూన్యం

కేంద్ర బడ్జెట్ పై మండిపడ్డ మాజీ మంత్రి బొత్స

బీహార్ కు లబ్ధి.. మరి ఏపీకి ఏమిచ్చిందని ప్రశ్న

టీడీపీకి రాజకీయ ప్రయోజనాలే తప్ప రాష్ట్ర ప్రయోజనాలు పట్టవంటూ విమర్శ

రాష్ట్రంలో కూటమి సర్కారు ఉన్నా, అందులో టీడీపీకి పదహారు మంది ఎంపీలు ఉన్నా నిధులు తీసుకురాలేకపోయారని మండిపాటు

2లో

## ఏపీ ప్రభుత్వ సలహాదారుగా మాజీ డీజీపీ ఆర్పీ ఠాకూర్ నియామకం

ఢిల్లీలోని ఏపీ భవన్ వేదికగా విధులు నిర్వహించనున్న ఆర్పీ ఠాకూర్

రెండేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగనున్న ఆర్పీ ఠాకూర్

ఉత్తర్వులు జారీ చేసిన పరిపాలనా శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేశ్ కుమార్ మీనా



3లో

## అదరగొట్టిన అమ్మాయిలు

ఐసీసీ అండర్-19 వరల్డ్ కప్ విజేత టీమిండియా






తెలుగుమ్మాయి త్రిష ఆల్ రౌండ్ షో...

మలేసియాలో ఐసీసీ అండర్-19 మహిళల టీ20 వరల్డ్ కప్

ఫైనల్లో టీమిండియా × దక్షిణాఫ్రికా

9 వికెట్ల తేడాతో నెగ్గిన భారత అమ్మాయిలు

2లో

### ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలో

# ఆప్ విఫలమైంది

అక్కడ్నించి ఎన్నికల ప్రచారానికి తరలి వెళ్లారు. ఢిల్లీలో తెలుగువారు ఎక్కువగా నివసించే ప్రాంతాల్లో చంద్రబాబు ఎన్నికల ప్రచారం సాగుతోంది. బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని చంద్రబాబు తెలుగువారికి పిలుపు ఇచ్చారు. ఆయన తన సభల్లో తెలుగులోనే ప్రసంగించారు. ఈ సందర్భంగా తన ప్రసంగంలో ఆయన అధికారిక ఆప్ ను టార్గెట్ చేశారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలో ఆప్ విఫలమైందని, అదే సమయంలో నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్రం ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటోందని అన్నారు. తాగునీరు అందించడంలో ఆప్ విఫలమైందని, ప్రధాని మోదీ అమృత్ పథకం కింద స్వచ్ఛమైన తాగునీరు అందిస్తున్నారని వివరించారు. కేంద్రం నిధులు ఇచ్చినా సద్వినియోగం చేసుకోలేని దద్దమ్మ ప్రభుత్వం ఆప్ ప్రభుత్వం అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ దుర్గంధభరితంగా ఉందని దీనికి కారణం ఎవరని ప్రశ్నించారు. యమునా నది ప్రక్షాళన చేస్తామని 10 ఏళ్లుగా చెబుతున్నారు... కానీ యమునా నది ప్రక్షాళన జరగాలంటే అది మోదీకే సాధ్యమని చంద్రబాబు పేర్కొన్నారు. ఢిల్లీలో కాలుష్యం గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదని, ఈ సభకు వచ్చిన వాళ్లు కూడా కాలుష్యం దెబ్బకు ఎప్పుడెప్పుడు వెళ్లిపోదామా అనుకుంటున్నారని వ్యాఖ్యానించారు. “మనకు కావాల్సింది ఆయారాంలు గయారాంలు కాదు... ప్యాలెస్ లు కట్టుకునే వాళ్లు కాదు... ప్రజల కోసం పాటుపడే వాళ్లు కావాలి... అభివృద్ధి జరగాలంటే బీజేపీని గెలిపించాలి... కమలం గుర్తుకు ఓటేయాలి... ఇక్కడ పోటీ చేస్తున్న సంజయ్ గోయల్ ను గెలిపించాలి... 1995లో హైదరాబాద్ ఎలా ఉందో ప్రస్తుతం ఢిల్లీ అలా ఉంది. ఇక్కడ గాలి కాలుష్యమే కాదు రాజకీయ కాలుష్యం కూడా ఉంది.ఆంధ్రప్రదేశ్ లో జరిగిన ఎన్నికల్లో మా కూటమిని నమ్మి ప్రజలు ఓట్లేశారు... వైసీపీని ఇంటికి పంపించారు... డబుల్ ఇంజిన్ సర్కారుకే ప్రజలు ఓట్లేశారు... ఆరు నెలల్లోనే లక్షల కోట్ల అభివృద్ధికి బాటలు వేశాం... ఇక్కడ ఢిల్లీలో ఆప్ ఇంజిన్ సర్కారు కావాలా, మీకు డబుల్ ఇంజిన్ సర్కారు కావాలా?” అని చంద్రబాబు తన ప్రసంగంలో పేర్కొన్నారు.

# అదరగొట్టిన అమ్మాయిలు



**ఫిబ్రవరి 02(రిపబ్లిక్ న్యూస్):** టీమిండియా అమ్మాయిలు అదరగొట్టేశారు. ఐసీసీ అండర్-19 మహిళల టీ20 వరల్డ్ కప్ లో విజేతలుగా నిలిచారు. ఇవాళ మలేసియా రాజధాని కౌలాలంపూర్ లో జరిగిన టోర్నీ ఫైనల్లో భారత మహిళల జట్టు 9 వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికాను చిత్తు చేసింది. దక్షిణాఫ్రికా నిర్దేశించిన 83 పరుగుల లక్ష్యాన్ని భారత్ కేవలం 11.2 ఓవర్లలో 1 వికెట్ మాత్రమే కోల్పోయి ఛేదించింది.

తెలుగమ్మాయి గొంగడి త్రిష ఆల్ రౌండ్ షోతో అదరగొట్టింది. బౌలింగ్ లో 3 వికెట్లు తీయడమే కాకుండా, ఓపెనర్ గా బరిలో దిగి 33 బంతుల్లో 44 పరుగులు చేసి అజేయంగా నిలిచింది. త్రిష స్కోరులో 8 ఫోర్లు ఉన్నాయి.మరో ఓపెనర్ జి.కమలిని 8 పరుగులకే అవుటైనా... వన్ డౌన్ బ్యాటర్ సనికా చల్కేతో కలిసి త్రిష ఇన్నింగ్స్ ను ముందుకు నడిపించింది. సనికా చల్కే 22 బంతుల్లో 4 ఫోర్లతో 26 పరుగులు చేసింది. సనికా చల్కే విన్నింగ్ షాట్ గా ఫోర్ కొట్టి టీమిండియా శిబిరాన్ని సంబరాల్లో ముంచెత్తింది. సఫారీ బౌలర్లలో కెప్టెన్ కేలా రీనెకె 1 వికెట్ తీసింది. కాగా, ఇప్పటివరకు ఈ టోర్నీ రెండు సార్లు నిర్వహించగా... రెండు పర్యాయాలు టీమిండియానే టైటిల్ సాధించింది. 2023లో జరిగిన ఐసీసీ అండర్-19 వరల్డ్ కప్ లో టీమిండియ ఫైనల్లో ఇంగ్లండ్ ను ఓడించి చాంపియన్ గా నిలిచింది. ఇప్పుడు వరుసగా రెండోసారి టోర్నీలో విజేతగా అవతరించింది.




# తప్పు చేసిన వాళ్లెవరూ తప్పించుకోలేరు...!!

**పుంగనూరుఫిబ్రవరి 02(రిపబ్లిక్ న్యూస్):** చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలోని సోమల గ్రామంలో ఏర్పాటు చేసిన ‘జనంలోకి జనసేన’ భారీ బహిరంగ సభకు పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు హాజరయ్యారు. ఈ సభలో ఆయన ప్రసంగించారు. ఇక్కడ అందరూ పెద్దిరెడ్డికి భయపడతారు... మీరు కూడా జాగ్రత్త అని కొందరు చెప్పారని నాగబాబు వెల్లడించారు. అయితే... పెద్దిరెడ్డి కాదు... ఇంకే రెడ్డి వచ్చినా తాము భయపడబోమని చెప్పానని తెలిపారు.




“పెద్దిరెడ్డికే కాదు... వాళ్ల నాయకుడు జగన్ కు, జగన్ తండ్రి రాజశేఖర్ రెడ్డికే భయపడలేదు... ఇతనెంత! మేం న్యాయంగా, ధర్మంగా ముందుకెళ్లే పవన్ కల్యాణ్ నాయకత్వంలో పనిచేస్తున్నాం... మాకు పెద్దిరెడ్డి కాదు కదా... సుబ్బారెడ్డి, మరో పిచ్చిరెడ్డి వచ్చినా భయపడేది లేదు” అని నాగబాబు స్పష్టం చేశారు. పెద్దిరెడ్డి భూ దోపిడీకి పాల్పడ్డాడని, తను దోచుకున్న భూముల రికార్డులు లేకుండా మదనపల్లె తహసీల్దార్ కార్యాలయంలో ఫైళ్లు దగ్ధం చేయించాడని ఆరోపించారు. తగలబడిన ఫైళ్లలో చాలావరకు 22ఏ కింద ఉన్న ప్రభుత్వ భూములకు సంబంధించిన పత్రాలేనని సీఐడీ అధికారులు నిర్ధారించారని వివరించారు. కూటమి ప్రభుత్వంలో, తప్పు చేసిన వాళ్లెవరూ తప్పించుకోలేరని నాగబాబు హెచ్చరించారు. శాసనసభ చుట్టుపక్కలకు రావడానికి కూడా వైసీపీ నేతలకు ధైర్యం సరిపోవడంలేదని నాగబాబు ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో మైక్ ఇవ్వడంలేదని వైసీపీ నేతలు అంటున్నారని, సభకు వస్తే కదా మైక్ ఇచ్చేది లేనిదీ తెలుస్తుంది అని వ్యాఖ్యానించారు. అసెంబ్లీకి వచ్చి గొంతుక వినిపించాలని ఈ సందర్భంగా జగన్ రెడ్డికి కూడా చెబుతున్నానని అన్నారు.

“ఈ పెద్దిరెడ్డి రూ.2 లక్షల కోట్ల అక్రమ ఆస్తులను కూడబెట్టాడు. అన్నిటికన్నా సిగ్గు పడాల్సిన విషయం ఏంటంటే... ఓటర్లు ఓట్లు వేసి గెలిపిస్తే అసెంబ్లీకి వచ్చి నియోజకవర్గ ప్రజల తరపున నీ గొంతు వినిపించడానికి ధైర్యం చాలని నీకు ఎమ్మెల్యే పదవి దండగ. నీకే కాదు... జగన్ తో కలిపి 11 మంది ఎమ్మెల్యేలు గెలిచి ఉపయోగం ఏముంది? ఎందుకు మీరు శాసనసభకు రాలేకపోతున్నారు?” అంటూ నాగబాబు నిలదీశారు. ఇక, వైసీపీ నేతలు ఇష్టానుసారం మాట్లాడడం మానుకోవాలని అన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలకు చూడాలని హితవు పలికారు. “నోటికొచ్చినట్టు వాగే వైసీపీ సన్నాసులకు చెబుతున్నా... వృద్ధులు, వితంతువుల పింఛన్లు ఒకేసారి రూ.1000 పెంచి రూ.4 వేలు ఇస్తున్నాం. పెంచిన పెన్షన్లను ప్రతి నెల వాళ్ల ఇళ్ల వద్దనే ఇస్తున్నాం. దివ్యాంగులకు రెట్టింపు పెన్షన్లు ఇస్తున్నాం. గత జగన్ ప్రభుత్వం వచ్చిన మొదటి నాలుగు నెలల్లో రూ.250 పెన్షన్ పెంచడం తప్ప వేరే ఏ హామీ అమలు మొదలుపెట్టలేదు” అని నాగబాబు విమర్శించారు. రాజధాని అమరావతికి రూ.15 వేల కోట్లు తెచ్చుకున్నామని, పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం నుంచి రూ.12 వేల కోట్ల నిధులు సంపాదించుకున్నామని వివరించారు. దీపం పథకం ద్వారా 80 లక్షల మంది లబ్ధిదారులకు ఏడాదికి 3 ఉచిత సిలిండర్లు ఇస్తున్నామని నాగబాబు తెలిపారు. ముఖ్యంగా, రాష్ట్రవ్యాప్తంగా గుంతలు పడిన రోడ్లకు రూ.361 కోట్లతో మరమ్మతులు చేయిస్తున్నామని చెప్పారు. గిరిజన గ్రామాలకు రోడ్లు వేయిస్తున్నామని, గిరిజన ప్రాంతాల్లో అత్యవసర వైద్యం కోసం ఫీడర్ అంబులెన్స్ లు ఏర్పాటు చేశామని వివరించారు. ముఖ్యంగా, మెగా డీఎస్సీ ద్వారా 16,347 టీచర్ పోస్టులు... మరోవైపు 6 వేల పోలీసు ఉద్యోగాల నియామకాలకు చర్యలు చేపట్టామని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక చెత్త పన్ను, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసిందని... ఉచిత ఇసుక అందించడం ద్వారా పేదలపై ఆర్థికభారం తొలగించామని నాగబాబు వివరించారు. మత్స్యకారుల ఉపాధిని దెబ్బతీసే జీవో నెం.217, జీవో నెం.144 రద్దు చేశామని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం రాకతో దాదాపు 20 ప్రముఖ కంపెనీలు రూ.6.33 లక్షల కోట్ల పెట్టుబడులకు ముందుకు వచ్చాయని, తద్వారా 4 లక్షల మందికి ఉపాధి లభించనుందని తెలిపారు. విశాఖలో టీసీఎస్ డేటా సెంటర్ ద్వారా 10 వేల ఉద్యోగాలు వస్తున్నాయని చెప్పారు. గతంలో లేని విధంగా ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని పేర్కొన్నారు. డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచడం జరిగిందని అన్నారు.







# ఏపీకి బడ్జెట్ లో దక్కిన వాటా శూన్యం

### కేంద్ర బడ్జెట్ పై మండిపడ్డ మాజీ మంత్రి బొత్స



కేంద్ర ప్రభుత్వం శనివారం లోక్ సభలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో ఏపీకి నిధులు కేటాయించకపోవడం దురదృష్టకరమని మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ అన్నారు. బీహార్ కు కేంద్రం వరాల జల్లు కురిపించిందని గుర్తుచేస్తూ.. రాష్ట్రంలో కూటమి సర్కారే ఉన్నా, అందులో టీడీపీకి పదహారు మంది ఎంపీలు ఉన్నా నిధులు తీసుకురావడంలో వారంతా విఫలమయ్యారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వంలో టీడీపీ కూడా భాగస్వామ్య పార్టీనే అని బొత్స గుర్తుచేశారు. అయితే, టీడీపీకి రాజకీయ ప్రయోజనాలే తప్ప రాష్ట్ర ప్రయోజనాలు పట్టవని ఈ బడ్జెట్ తో తేలిపోయిందన్నారు. టీడీపీ ప్రాధాన్యాలు వేరే అని చెప్పారు. బీహార్ తో పోల్చుకుంటే ఏపీకి ఈ బడ్జెట్ లో దక్కిన వాటా శూన్యమని చెప్పారు.

బడ్జెట్ ప్రసంగం ప్రారంభిస్తూ సభలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గురజాడ అప్పారావు కవిత ‘దేశమంటే మట్టికాదోయ్.. దేశమంటే మనుషులోయ్’ చదవడం సంతోషకరమని బొత్స చెప్పారు. ఏపీకి చెందిన మహాకవిని సభలో ప్రస్తావించారు కానీ రాష్ట్రానికి కేటాయింపులు మాత్రం మరిచిపోయారని విమర్శించారు. బడ్జెట్ లో అసలు ఏపీ ప్రస్తావనే లేదన్నారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు కుదించడంపైనా బొత్స మండిపడ్డారు. ఏపీకి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును 45.72 మీటర్ల ఎత్తుతో నిర్మిస్తుంటే కేంద్రం దానిని 41 మీటర్లకు కుదిస్తూ నిధుల కేటాయింపునకు అంగీకరించిందని తెలిపారు. ఈ విషయాన్ని కూడా కొంతమంది నేతలు ఘనంగా చెప్పుకోవడం వింటుంటే చాలా బాధ అనిపించిందని బొత్స చెప్పారు.

# క్యాన్సర్ నివారణ అవగాహన ర్యాలీ

## ఐఎంఏ , ఉదయానంద ఆసుపత్రి ఆధ్వర్యంలో

## ఫిబ్రవరి 4వ తేదీ ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ ప్రత్యేక కార్యక్రమాలు

**ఉదయానంద క్యాన్సర్ ఆసుపత్రి పింక్ బస్ లో ఉచిత , రాయితీ క్యాన్సర్ పరీక్షలు**

**క్యాన్సర్ అవగాహన కరపత్రాల విడుదల క్యాన్సర్ అవగాహన సదస్సు నిర్వహణ**

**నంద్యాల ఫిబ్రవరి 2 (రిపబ్లిక్ న్యూస్) :** ఈనెల 4వ తేదీ ప్రపంచ క్యాన్సర్ నివారణ దినోత్సవం సందర్భంగా ఐఎంఏ నంద్యాల, ఉదయానంద క్యాన్సర్ ఆసుపత్రి, నంద్యాల మహిళా వైద్య విభాగం సంయుక్త నిర్వహణలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు, ఉదయానంద ఆసుపత్రి వైద్యులు డాక్టర్ భార్గవరెడ్డి, ఐఎంఏ నంద్యాల మహిళా వైద్య విభాగ అధ్యక్షురాలు డాక్టర్ కల్పన వివరాలు తెలియజేశారు. 4వ తేదీ మంగళవారం ఉదయం ఉదయానంద ఆసుపత్రి నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు క్యాన్సర్ నివారణ అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్నామని, రాష్ట్ర మైనారిటీ సంక్షేమ, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా పాల్గొని ర్యాలీ ప్రారంభిస్తారని తెలిపారు. ర్యాలీ అనంతరం క్యాన్సర్ పై ప్రజా అవగాహన కరపత్రాల విడుదల, టౌన్ హాల్ ప్రాంగణంలో ఉదయం 10:00 నుండి ఉదయానంద క్యాన్సర్ ఆసుపత్రి పింక్ బస్సు లో గర్భాశయం ముఖ ద్వార క్యాన్సర్ ప్రాథమిక దశలో గుర్తించే ఉచిత పాప్ స్మియర్ పరీక్షలు,




**ఉచిత, రాయితీ పై క్యాన్సర్ పరీక్షలు నిర్వహించే ఉదయానంద క్యాన్సర్ ఆసుపత్రి పింక్ బస్**

రాయితీతో 15 వందల రూపాయల ఖరీదు అయ్యే హెచ్ పి వి వైరస్ పరీక్ష వెయ్యి రూపాయలకు,రొమ్ము క్యాన్సర్ గుర్తించడానికి చేసే మామో గ్రామ్ మూడు వేల రూపాయల బదులు 500 రూపాయలకు, అవసరమైన వారికి గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ గుర్తించడానికి 5000 రూపాయల విలువ చేసే కోల్పోస్కోప్ పూర్తి ఉచితంగా, 18 సంవత్సరాలు దాటిన బాలికలకు గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ నివారణ వ్యాక్సిన్ రాయితీ ధరలో అందుబాటులో ఉంటాయి. ఉదయానంద క్యాన్సర్ ఆసుపత్రి క్యాన్సర్ శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ సాయి ప్రణీత్, డాక్టర్ నాగ సుదర్శన్ రెడ్డి, క్యాన్సర్ మెడికల్ చికిత్స నిపుణులు డాక్టర్ సుష్మిత, క్యాన్సర్ రేడియేషన్ చికిత్స నిపుణులు డాక్టర్ సురేఖ ఈ శిబిరంలో పాల్గొంటారు. మహిళలు ఈ పరీక్షలు చేయించుకోవడం ద్వారా ప్రాథమిక దశలోనే క్యాన్సర్ ను గుర్తించడానికి, సరైన చికిత్స అందించడం ద్వారా పూర్తిగా ఆ వ్యాధి బారిన పడకుండా ఉండడానికి ఈ పరీక్షలు దోహదం చేస్తాయి అన్నారు. క్యాన్సర్ లక్షణాలు వచ్చినప్పుడే పరీక్షలు చేయించుకోవడం సరికాదని, ఆ లక్షణాలు వచ్చిన తర్వాత క్యాన్సర్ త్వరిత గతిన ముదిరే అవకాశం ఉంటుందని, అందుకే ఈ పరీక్షలు ముందస్తుగా చేయించుకోవడం ద్వారా క్యాన్సర్ బారిన పడకుండా ఉండడానికి ఆస్కారం ఏర్పడుతుందని అన్నారు. అదే రోజుసాయంత్రం రామకృష్ణ పిజి కళాశాలలో క్యాన్సర్ అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమాలలో ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు పాల్గొనాలని, ప్రజలు ఈ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు

# దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టిన కేంద్ర బడ్జెట్

## మరోసారి ఆంధ్రరాష్ట్ర ప్రజలను మోసగించిన కేంద్ర ప్రభుత్వం పిడిఎస్ యు అధ్యక్షులు ఎస్ ఎం డి.రఫీ

**నంద్యాల ఫిబ్రవరి 3( రిపబ్లిక్ న్యూస్) :** 2025-26 వార్షిక కేంద్ర బడ్జెట్లో అంకెల గారడీలతో మరోసారి దేశ ప్రజలను కేంద్ర ప్రభుత్వం మోసగించిందని, మన దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టిందని పిడిఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎం డి రఫీ విమర్శించారు. ఈ సందర్భంగా పిడిఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎం డి.రఫీలి మాట్లాడుతూ వికసిత్ భారత్ 2047 లక్ష్యం అంటూ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన 2025-26(50,65,345 కోట్ల) బడ్జెట్ సంపన్నులకు కార్పొరేటర్ రంగానికి మేలు చేసేది తప్ప, సామాన్యులకు ,రైతులకు ,కార్మికులకు ఏం ప్రయోజనం లేదని పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు రఫీ విమర్శించారు. దేశంలో నూటికి 70 శాతం మంది ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ రంగానికి కేవలం 25 శాతం(1,71,437 కోట్లు) కేటాయించి చేతులు దులుపుకున్నారని అన్నారు. వ్యవసాయ కూలీలు,కౌలు రైతుల గురించి కనీస ప్రస్తావన లేకుండా పోయిందని ఆరోపించారు. అంతేకాకుండా పంటలకు గిట్టుబాటు ధరలు ,కనీస మద్దతు ధరలు సంబంధించి బడ్జెట్లో ప్రస్తావించకపోవడం దారుణమని తెలిపారు. ఈ ఏడాది మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కేవలం 86 వేల కోట్లు కేటాయించడం చూస్తే గ్రామీణ



ప్రాంతంలో ఉన్నటువంటి ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడచడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కార్మికుల హక్కులను కాలు రాస్తున్న నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేసేందుకు సిద్ధమవుతూనే, కార్పొరేట్లకు ఊడిగం చేసే వార్షిక బడ్జెట్ ను ప్రవేశపెట్టారని తెలిపారు . ఇది పూర్తిగా ప్రజావ్యతిరేక బడ్జెట్ గా పరిగణించాలని తెలిపారు .విద్య వైద్య రంగానికి సహితం అరకొర నిధులు కేటాయించారని అన్నారు. ఆదాయపు పన్ను పరిమితిని 12 లక్షలకు పెంచడం మినహాయించి ,బడ్జెట్లో అంకెల గారడీలు తప్ప చేసింది ఏమీ లేదని విమర్శించారు. కేంద్ర బడ్జెట్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఊసే ఎత్తకపోవడం దారుణమని, మరోసారి కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్ర ప్రజల ఆశలపై ఆవిరి చల్లిందని అన్నారు. విభజన హామీలను పక్కనపెట్టి, రాష్ట్రానికి మొండి చేయి చూపిందని ఆరోపించారు. విశాఖ రైల్వే జోన్, ఎన్ఐటి, ఐఐటి ,ట్రిబుల్ ఐటీ ,గిరిజన యూనివర్సిటీ, సెంట్రల్ యూనివర్సిటీ ,దుగ్గిరాజుపట్నం పోర్టు, కడప స్టీల్ ప్లాంట్ ,వైజాగ్ స్టీల్ ప్లాంట్ ,వెనుకబడిన సీమా, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ, రాజధాని నిర్మాణానికి నిధుల ప్రస్తావనే ఈ బడ్జెట్లో లేకపోవడం దారుణం అన్నారు. మొత్తం మీద సాధారణ ప్రజలు ఎదుర్కొంటున్న ఏ తక్షణ సమస్యను బడ్జెట్లో ప్రస్తావించలేదని తెలిపారు. కాబట్టి బడ్జెట్ పేరుతో జరుగుతున్న ఈ అంకెల గారడిని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని, అటువంటి ప్రజావ్యతిరేక, కార్పొరేట్ అనుకూల ఆర్థిక పత్రానికి వ్యతిరేకంగా ,ఐక్యంగా జరిగే నిరసన కార్యక్రమాలలో దేశ ప్రజలందరూ కూడా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# కూటమి ప్రభుత్వం నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత కల్పించాలి

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు**

**ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డినీ మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు**



ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి పుష్ప గుచ్చం అందజేస్తున్న అభిరుచి మధు

**బండి ఆత్మకూరు, ఫిబ్రవరి 2, (రిపబ్లిక్ న్యూస్):-** భారతీయ జనతా పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన ఇటీవల భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షులుగా ఎన్నికై పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత జిల్లాలోని కూటమి ఎమ్మెల్యేలను కలిసి పలు అంశాలపై ఇందులో భాగంగా ఆయన ఆదివారం శ్రీశైలం ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించారు. కూటమి ప్రభుత్వం చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై ఇరువురు మాట్లాడుకున్నారు. ముందుగా ఎమ్మెల్యే బుడ్డ రాజశేఖర్ రెడ్డి ఆయనకు అభినందనలు తెలియజేశారు. తర్వాత అభిరుచి మధు మాట్లాడుతూ నియోజకవర్గంలోనీ భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలను ప్రభుత్వ కార్యక్రమాలకు ఆహ్వానిస్తూ తగు ప్రాధాన్యత కల్పించాలని ఎమ్మెల్యేని కోరారు. అలాగే కూటమి ఒప్పందం ప్రకారం కేటగిరీల వారీగా నామినేటెడ్ పదవుల్లో మా పార్టీ వారికి అవకాశం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేకు ఆయన విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మహిళా జిల్లా నాయకురాలు మెమిన్ షబానా, ఇతర బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మతోన్మాద వ్యతిరేక పోరాటమే గోకారికి నిజమైన నివాళి

## సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలి - కామ్రేడ్ పెద్దింటి గోకారి 10వ వర్ధంతి సభ

**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 02(రిపబ్లిక్ న్యూస్):** మతోన్మాద వ్యతిరేక పోరాటమే కామ్రేడ్ గోకారికి నిజమైన నివాళులు అని పీ డీ ఎస్ యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.భాస్కర్ అన్నారు. కర్నూల్ నగరంలో గోకారి నగర్ నందు కామ్రేడ్ గోకారి 10వ వర్ధంతి సభ నిర్వహించడం జరిగింది. ఈ సభకు న్యూడెమోక్రసీ నాయకులు రమణ అధ్యక్షత వహించగా ముఖ్య వక్తలుగా విచ్చేసిన సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నగర కార్యదర్శి వెంకటస్వామి, పీ డీ ఎస్ యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.భాస్కర్, అఖిల భారత రైతుకులీ సంఘం జిల్లా నాయకులు రాజు మాట్లాడుతూ కామ్రేడ్ పెద్దింటి గోకారి తన చివరి శ్వాస వరకు విప్లవోద్యమంలో ఉంటూ పీడిత ప్రజల కోసం పోరాటం చేశాడని, నిర్బంధాలు, జైలు శిక్షలు అనుభవిస్తూ ప్రజల పక్షాన నిలబడి ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధమయ్యాడని అన్నారు. కర్నూల్ నగరంలో కార్పొరేటర్ గా ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటాలకు సిద్ధమేడని అన్నారు. రాయలసీమ వెనుకబాటు తనానికి, నీళ్ల నిధులు





నియమాకాలపై పెద్ద ఎత్తున పోరాటం చేశాడని అన్నారు. మతోన్మాద, ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ బడ్జెట్ గా ఉంటూ సామాన్య ప్రజలకు ఉపయోగకరము లేని బడ్జెట్ అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక ప్యాకేజీ, ప్రత్యేక హోదా, విభజన హామీలు, విశాఖ స్టీల్ ప్లాంట్ కు నిధులు కేటాయించకపోవడం దుర్మార్గమని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలు అమలు చేయకపోవడం దుర్మార్గమని అన్నారు. తల్లికి వందనం పథకం, ఫీజు రియంబర్స్మెంట్, దీపం పథకం, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించకపోవడం దుర్మార్గమని అన్నారు. కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే ఇచ్చిన హామీలు అమలు చేయాలని అన్నారు. రాష్ట్ర బడ్జెట్లో వెనుకబడిన రాయలసీమకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కామ్రేడ్ పెద్దింటి గోకారి అమరత్వ స్ఫూర్తితో దేశవ్యాప్తంగా ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ నగర కార్యదర్శి రాము, ప్రగతిశీల మహిళా సంఘం నాయకులు మౌలాబి, ఎల్లమ్మ, పట్టణ పేదల సంఘం నాయకులు బ్రహ్మయ్య, రవి, ప్రసాద్ గోకరీ కాలనీవాసులు పాల్గొనడం జరిగింది.

# గాయత్రి గోశాల అభివృద్ధికి కృషి చేస్తా.. :రాష్ట్ర మంత్రి టి.జి భరత్

## -గోశాల దాతలను సత్కరించిన నిర్వాహకులు -.గోసేవ చేస్తే ఎంతో మేలు జరుగుతుందన్న మంత్రి టి.జి భరత్

**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 2 (రిపబ్లిక్ న్యూస్)** గోసేవ చేయడం వల్ల ఎంతో మేలు జరుగుతుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. నగరశివారులోని డోన్ రోడ్డులో గాయత్రి గోసేవ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గాయత్రి గోశాలలో వెయ్యి గోవులు దాటిన సందర్భంగా దాతలకు సత్కారం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి టి.జి భరత్ పాల్గొని గోమాత దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గోసేవ చేయాలన్నారు. గోశాలను ఏర్పాటుచేసినప్పటి నుండి నేటివరకు దాతలు అందిస్తున్న సహకారం ఎంతో గొప్పదన్నారు. దాతలను సత్కరించాలన్న ఆలోచన ఎంతో మంచిదన్నారు. గోసేవ చేయడం





వలన తన జీవితంలో ఎంతో మేలు జరిగిందని మంత్రి తెలిపారు. ఇక గోవులకు సంతృప్తిగా గ్రాసం అందించాలని ఆయన నిర్వాహకులకు సూచించారు. అవసరమైతే గోశాలలో గుడి కట్టించేందుకు ఆలోచించాలని ఇదివరకే నిర్వాహకులకు చెప్పినట్లు మంత్రి తెలిపారు. గోశాల అభివృద్ధికి ప్రభుత్వం తరుపున సహకారం అందించేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం దాతలను మంత్రి సత్కరించారు. ఈ కార్యక్రమంలో టి.జి శివరాజ్, గోశాల అధ్యక్షుడు జగదీష్ గుప్తా, ఇల్లూరు లక్ష్మయ్య, విజయ్ కుమార్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుంచే క్రీడల్లో పాల్గొనాలి

## - డాక్టర్ శంకర్ శర్మ



**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 2 (రిపబ్లిక్ న్యూస్)**

విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లో పాల్గొనాలని కర్నూలుకు చెందిన ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులు శంకర్ శర్మ అన్నారు. పెద్ద మార్కెట్ వద్దనున్న బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు యునివర్సల్ కరాటే బెల్టు గ్రేడింగ్ టెస్టును కరాటే మాస్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రతిభ కనబరచిన విద్యార్థులకు డాక్టర్ శంకర్ శర్మ ముఖ్య అతిథిగా వచ్చి వివిధ రకాల కరాటే బెల్ట్ లు ప్రదానం చేశారు. ఈసందర్భంగా డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ బ్రూస్లీ సినిమా ఎంటర్ ది డ్రాగన్ సినిమా చూసిన తర్వాత మార్షల్ ఆర్ట్స్ గురించి తనకు తెలిసిందన్నారు. మార్షల్ ఆర్ట్స్ వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చని అందువల్లే మార్షల్ ఆర్ట్స్ ను విద్యార్థులచే ప్రోత్సహిస్తున్నామని డాక్టర్. శంకర్ శర్మ తెలిపారు. ప్రస్తుతం సమాజంలో ఆనారోగ్య సమస్యలు ఎక్కువగా ఉన్నాయని వీటన్నింటికి కారణం శరీరానికి శ్రమ లేకపోవడమే అన్నారు. మార్షల్ ఆర్ట్స్ లో ప్రాణాయామం, యోగా, వ్యాయమం ఉండడంతో ఆరోగ్యంగా ఉండవచ్చని డాక్టర్ శంకర్ శర్మ సూచించారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో ప్రతి ఒక్క విద్యార్థికి ఆర్ట్ ఫిషల్ ఇంటల్ జెన్స్ గురించి తెలుసుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులను కరాటే లో ప్రోత్సహించడం కోసం డాక్టర్ శంకర్ శర్మ హాట్ బాక్స్ లను అందజేశారు. ఈకార్యక్రమంలో కరాటే మాస్టర్స్ టీ. శ్రీనివాసులు, కే. సుదాకర్, యం. క్రాంతి, కే. చిరంజీవులు తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 23న కర్నూలు లో రాయలసీమ మాలల యుద్ధ గర్జన



**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 02(రిపబ్లిక్ న్యూస్):** రాజ్యాంగాన్ని సవరించ కుండా ఎస్సీ వర్గీకరణ ఎలా చేస్తారని మాలమహానాడు నాయకులు కర్నూలు లో ప్రశ్నించారు. ఎస్సీ వర్గీకరణ కు వ్యతిరేకంగా కర్నూలులో ఈనెల 23 న ఎస్టీబీసీ కళాశాల ఆవరణలో మాల సంఘల జేఏసీ ఆధ్వర్యంలో రాయలసీమ మాలల యుద్ధ గర్జన నిర్వహిస్తున్నారు. ఈకార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రులను వారు ఎస్. నాగప్ప వీధిలోని ఓ కళ్యాణ మండపంలో ఆవిష్కరించారు. ఈకార్యక్రమానికి మల కులస్తులు అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో గోన నాగరాజు,యాట ఓబులేసు, బంగి సుధీర్, వేల్పుల జ్యోతి,కుందా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ ప్రభుత్వ సలహాదారుగా మాజీ డీజీపీ ఆర్పీ ఠాకూర్ నియామకం



**ఫిబ్రవరి 02(రిపబ్లిక్ న్యూస్):** మాజీ డీజీపీ ఆర్పీ ఠాకూర్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారుగా నియమితులయ్యారు. ఈ మేరకు సాధారణ పరిపాలనా శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఢిల్లీలోని ఏపీ భవన్ వేదికగా ఠాకూర్ విధులు నిర్వహిస్తారని, ఆయన ఈ పదవిలో రెండేళ్ల పాటు కొనసాగనున్నారని ఉత్తర్వులో పేర్కొన్నారు.1986 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన ఆర్పీ ఠాకూర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వివిధ హోదాల్లో పనిచేశారు. రాష్ట్ర విభజన అనంతరం ఆయన ఏపీ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీగా, శాంతిభద్రతల (లా అండ్ ఆర్డర్) ఏడీజీగా, అనంతపురం, చిత్తూరు డీఐజీగా, 2016 నవంబర్ 19 నుంచి ఏపీ అవినీతి నిరోధక శాఖ డీజీగా బాధ్యతలు నిర్వహించారు. ఆ తర్వాత 2018 జులై 1 నుంచి 2019 జూన్ 1 వరకు ఏపీ డీజీపీగా కొనసాగారు. అనంతరం ప్రింటింగ్ అండ్ స్టేషనరీ కమిషనర్‌గా, తర్వాత ఏపీఎస్ ఆర్టీసీ ఎండీగా బాధ్యతలు నిర్వర్తించారు.రాష్ట్ర ప్రభుత్వం ఒకే రోజు ఇద్దరు విశ్రాంత సీనియర్ ఐపీఎస్ అధికారులకు కీలక బాధ్యతలు అప్పగించడం విశేషం. శనివారమే విశ్రాంత ఐపీఎస్ ఏబీ వెంకటేశ్వరరావును పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా చంద్రబాబు ప్రభుత్వం నియమించింది. అదేవిధంగా, ఆర్పీ ఠాకూర్‌ను ప్రభుత్వ సలహాదారుగా నియమించింది.

# మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ బత్తుల ప్రభాకర్ అలియాస్ రాహుల్ రెడ్డి...

**ఘరానా నేరగాడు బత్తుల ప్రభాకర్ ను అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**వివరాలు తెలిపిన డీసీపీ వినీత్**

**హైదరాబాద్ఫిబ్రవరి 02(రిపబ్లిక్ న్యూస్):** పోలీసులు గత రాత్రి గచ్చిబౌలిలోని ప్రిజమ్ పబ్ వద్ద ఘరానా నేరస్తుడు బత్తుల ప్రభాకర్ ను అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. పబ్ వద్దకు ప్రభాకర్ వచ్చాడన్న సమాచారంతో అక్కడికి వెళ్లిన పోలీసులపై... ప్రభాకర్ రెండు రౌండ్లు కాల్పులు జరిపాడు. అనంతరం అతడ్ని అదుపులోకి తీసుకున్న పోలీసులు అతడి నుంచి రెండు తుపాకులు, 23 బుల్లెట్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన డీసీపీ వినీత్ మీడియాకు వివరాలు తెలిపారు. బత్తుల ప్రభాకర్ అలియాస్ రాహుల్ రెడ్డి చిత్తూరు జిల్లాకు చెందినవాడు అని వెల్లడించారు. అతడిపై ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో 80 వరకు కేసులు ఉన్నాయని... పలు కేసుల్లో అతడు మోస్ట్ వాంటెడ్ గా ఉన్నాడని తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల్లోనూ అతడు నేరాలకు పాల్పడిన చరిత్ర ఉందని డీసీపీ వివరించారు. పోలీసులకు దొరక్కుండా తప్పించుకోవడం ఎలా అనేది యూట్యూబ్ వీడియోలు చేసి నేర్చుకునేవాడని తెలిపారు. “ఇప్పటిదాకా బత్తుల ప్రభాకర్ 66 కేసుల్లో అరెస్ట్ అయ్యాడు. 2022లో అనకాపల్లి కోర్టుకు తీసుకెళుతున్న సమయంలో తప్పించుకుని పారిపోయాడు. అప్పటినుంచి అతడు దొరకలేదు. గతరాత్రి గచ్చిబౌలిలోని ప్రిజమ్ పబ్ వద్ద అతడ్ని పట్టుకున్నాం. ఈ క్రమంలో ఓ కానిస్టేబుల్ పై కాల్పులు జరపడంతో, ఆ కానిస్టేబుల్ కాలికి గాయమైంది” అని డీసీపీ చెప్పారు.ప్రభాకర్ ను అదుపులోకి తీసుకుని విచారించామని, అతడిచ్చిన సమాచారంతో అతడి నివాసంలో సోదాలు జరిపి 428 బుల్లెట్లు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. గతంలో జైల్లో ఉన్న సమయంలో తనతో గొడవపడిన తోటి ఖైదీని చంపడానికి బత్తుల ప్రభాకర్ బీహార్ లో తుపాకీ కొనుగోలు చేశాడని డీసీపీ వినీత్ వెల్లడించారు.





# ప్రభుత్వాలు మారుతున్నా గిరిజనుల తలరాతలు మారవా...?

**గూడెం వాసులకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో అధికారుల నిర్లక్ష్యం**

**సమస్యల వలయంలో చెంచుగూడెం గిరిజనులు...**



నంద్యాల టౌన్ ఫిబ్రవరి 1 (రిపబ్లిక్ న్యూస్) : వెలుగోడు మండలం లోని అబ్రాస్ కుంట లో నివసిస్తున్న గిరిజనులకు అధికారులు కనీస మౌలిక సదుపాయాలు కల్పించక పోవడం వల్ల గూడెం వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గూడెంలో దాదాపు 70కుటుంబాలు ఉన్నాయని, ప్రభుత్వం అందిస్తున్న రేషన్ సరుకులు కూడా సక్రమంగా అందించడం లేదని గిరిజనులు వాపోయారు. అక్కడ నివసిస్తున్న కొందరికి ఇంటి స్థలాలు మంజూరు చేయడంలో అధికారులు విఫలమయ్యారని, ఇంటి స్థలాలు మంజూరు చేయాలని కోరారు. ఇప్పటికీ అక్కడ నివసిస్తున్న పలువురు గిరిజనులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు కూడా అందడం లేదని తెలిపారు. గూడెంలో రోడ్లు కూడా వేయడం లేదని వర్షాకాలం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని తెలిపారు. మట్టిరోడ్లమీద పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగి విషపురుగులు నిత్యం సంచరిస్తున్నాయని గిరిపుత్రులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్కడ కొన్ని కుటుంబాలకు మరుగుదొడ్డి సదుపాయం లేక వారి వద్ద నున్న చిన్నపాటి తడికెలు , చీరెలు అడ్డుపెట్టుకొని తాత్కాలిక స్నానపుగది ఏర్పాటుచేసుకొని అందులోనే వారి అవసరాలను తీర్చుకునే దౌర్భాగ్య పరిస్థితి నెలకొందని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా అక్కడ విద్యుత్ విద్యుత్ దీపాలు, కనెక్షన్లు ఏర్పాటు చేయకపోవడంతో రాత్రి సమయంలో గూడెం వాసులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని, వర్షాకాలంలో రోడ్లు బురదమయంగా ఉండడంతో తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని తమగోడు వెళ్లబుచ్చారు. అధికారులకు తెలియజేస్తున్నప్పటికీ మా సమస్యలను పట్టించుకోవడంలేదని గూడెం వాసులు తెలిపారు. మాకు భూములు ఇచ్చారు కానీ పూర్తిస్థాయిలో పట్టాలు అందజేయలేదని వాపోయారు. అధికారులు ఎప్పుడో ఒకసారి వచ్చి సున్నం చల్లి వెళతారు తప్ప ఇక్కడ ఎటువంటి మౌలిక సదుపాయాలు కల్పించడం లేదని గూడెం వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ తమ గూడెం పై దృష్టి సారించి తాము ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని గూడెం వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని కౌన్సెలింగ్

**చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి**





**నంద్యాల క్రైం, ఫిబ్రవరి 2, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో నేరనియంత్రణ శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నివసిస్తున్న రౌడీ షీటర్లకు ,నేరచరిత్ర గలవారికి ,చెడు నడత కలిగిన వ్యక్తులకు సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం ప్రస్తుతం వారు జీవిస్తున్న విధానం, జీవనోపాధికి చేస్తున్న వృత్తులపై ఆరా తీశారు.అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్న రాదని మీపై నిరంతరం నిఘా ఉంటుందని,పోలీసుల మాటలను వినకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ అధికారులు హెచ్చరించారు.

# కోట్ల కిసాన్ ఘాట్ కు కోటి రూపాయలు ప్రభుత్వ నిధులు

**:జనతా ఫౌండేషన్ అధినేత కొత్తూరు సత్యం**



**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 02 (రిపబ్లిక్ న్యూస్)** కోట్ల కిసాన్ ఘాట్‌కు మరమ్మతుల కోసం కోటి రూపాయలు శాంక్షన్ అయినట్లు జనతా ఫౌండేషన్ అధినేత కొత్తూరు సత్యనారాయణ గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం మాట్లాడుతూ ఇటీవల జనతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోట్ల కిసాన్ ఘాట్ ను పరిశీలించిన అనంతరం ప్రభుత్వానికి 48 గంటల్లో స్పందించని పక్షంలో ప్రత్యక్షంగా తామేరంగంలో దిగుతామని చెప్పడం జరిగిందన్నారు . దీనిపై మీడియాలో వచ్చిన కథనాలు మీద డోన్ శాసనసభ్యులు కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి తోపాటు మాజీ శాసనసభ్యురాలు కోట్ల సుజాతమ్మ ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంతో వెంటనే ప్రభుత్వం కోటి రూపాయలు నిధులు మంజూరు చేస్తున్నట్లు స్వయంగా కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి చెప్పడం హర్షణీయమన్నారు. మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డి పేరిట ఏర్పాటైన కిసాన్ ఘాట్ మరమ్మత్తులు వెంటనే చేయించి ప్రజలకు సౌకర్యం వంతంగా ప్రజలకు ఆహ్లాద కలిగించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.

# నేడు కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా,**



**నంద్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 02, రిపబ్లిక్ న్యూస్ ::** నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో నేడు "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించే ప్రక్రియను "పబ్లిక్ గ్రివియన్స్ రెడ్రెస్సల్ సిస్టం (పిజిఆర్ఎస్)" ద్వారా చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే "పబ్లిక్ గ్రివియన్స్ రెడ్రెస్సల్ సిస్టం" కార్యక్రమానికి నేటి ఉదయం 9-30 గంటలకు జిల్లాధికారులందరూ హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు.అలాగే జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్ స్థాయిలో కూడ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# గీత కులాల మద్యం దుకాణాలు కేటాయింపు పై ఎక్సైజ్ అధికారి సమావేశం



**నంద్యాల ఫిబ్రవరి 2 (రిపబ్లిక్ న్యూస్) :** నంద్యాల ప్రోహిబిషన్ ,ఎక్సైజ్ అధికారి రవికుమార్ ఆదేశాల మేరకు నంద్యాల ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ లో ఆదివారం గీత కులాల మద్యం దుకాణాలు కేటాయింపు, దరఖాస్తుల చేసుకునే విధానము మీద గీత కులాల వారితో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. గీత కులాల వారికి నంద్యాల మున్సిపాలిటీ పరిధిలో "ఈడిగ" కులస్తులకు ఒక మద్యం దుకాణము కేటాయించారు. .ఒక్కో అప్లికేషన్ ఫీజు రూ. 2 లక్షలు, లైసెన్సు ఫీజులో సగం మాత్రమే చెల్లించేలా పెసలుబాటు కల్పించారు. 2024-25 సంవత్సరానికి రూ. 21,66, 6672025-26 సంవత్సరానికి రూ. 35,75,000 లైసెన్సు ఫీజుగా నిర్ణయించారు. ఒక వ్యక్తి ఒక దుకాణానికి ఎన్ని దరఖాస్తులు చేసుకోవచ్చు. ఒక వ్యక్తికి ఒక దుకాణము మాత్రమే కేటాయిస్తారు. కేటాయించిన గీత కులాల వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవలెను. దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ 05.02.2025 సాయంత్రం 5.00 గంటల వరకు మాత్రమే. దరఖాస్తు చేయదలచిన వారు కుల ధ్రువీకరణ ఈడిగ కులస్తులు ఈడిగ అని, గౌడ కులస్తులు గౌడ అని మాత్రమే కుల ధ్రువీకరణ పత్రము పొందవలెను. కుల ధృవీకరణ పత్రము పొందడములో ఏదైనా సమస్యలున్నా, దరఖాస్తులు చేయడం లో ఏదైనా సమస్యలు ఉన్నా నంద్యాల ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి రవికుమార్ చరవాణి: 8008828467 వారికి, నంద్యాల ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కృష్ణ మూర్తి చరవాణి: 9440902586 వారికి సంప్రదించ చేయవచ్చు..

ఎవరి ప్రలోభాలకు, ఎవరైనా బెదిరింపులకు భయపడకుండా నిర్భయంగా దరఖాస్తులు సమర్పించాలి అని సమావేశంలో వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో నంద్యాల ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కృష్ణ మూర్తి , సిబ్బంది, వివిధ మండలాల కల్లు గీత కులాల వ్యక్తులు పాల్గొన్నారు..

# సూర్యుడి విగ్రహంపై సూర్యుడి కిరణాభిషేకం..!

**మహానంది, ఫిబ్రవరి 2, (రిపబ్లిక్ న్యూస్):** గాజులపల్లె రైల్వే స్టేషన్‌లోని శ్రీ మరకత లింగేశ్వర, నవగ్రహ దేవాలయాల్లో ఉన్న సూర్య దేవాలయంలో కొలువైన సూర్యదేవుడు విగ్రహం పైన ఆదిత్యుడి కిరణాలు తాకడం విశేషం. ఆలయ దర్శనానికి వచ్చిన భక్తులు ఈ దృశ్యాన్ని తిలకించి భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తూ ఓం నమో సూర్య దేవా అంటూ పూజలు చేపట్టారు. సూర్య దేవుడిపై సూర్యుడి కిరణాలు అభిషేకించినట్లు అగుపించాయని ఆలయ వ్యవస్థాపకులు కనమర్లపూడి మస్తాన్ రావు తెలిపారు.





# కేంద్ర బడ్జెట్ అంకెల గారడీ

**రైతులకు, పేదలకు ప్రయోజనం లేని బడ్జెట్ - జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పి మురళీకృష్ణ**



**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 02(రిపబ్లిక్ న్యూస్):** పెట్టుబడిదారులకు అందలం ఎక్కించే విధంగా కేంద్ర బడ్జెట్ ఉందని అంకెల గారిది బడ్జెట్ అని కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కోడుమూరు మాజీ ఎమ్మెల్యే టిటిడి బోర్డు మాజీ సభ్యులు పి మురళికృష్ణ ఆరోపించారు. పార్లమెంట్లో ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన 2025- 26 కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ అనుకూల బడ్జెట్ గా రైతు వ్యతిరేక బడ్జెట్ గా ఉందని, మద్దతు ధరలు రుణమాఫీ ప్రస్తావన లేదని, పంటల బీమాకు నిధులు కేటాయింపు లేకపోవడం రైతులను నిరాశ పరిచినదని తెలియజేశారు. ప్రజలను మోసగించేలా రూపొందించిన బడ్జెట్ అని పదేళ్లలో 54.18 లక్షల కోట్ల మొత్తాన్ని పన్నుల రూపంలో వసూలు చేసి ఇప్పుడు 12 లక్షల వరకు పన్ను మినహాయింపు ఇచ్చామని కేంద్రం వంచిస్తుందని సగటున ఏడాదికి 80 వేల ఆదా చేసుకోవచ్చని కేంద్రం బుకాయిస్తుందని యువత మహిళలకు మొండి చేయి చూపించారని దళితులు, మైనార్టీలు, బీసీలకు విద్య, ఆరోగ్యంపై ఎలాంటి ప్రకటన చేయలేదని విమర్శించారు. అన్ని రంగాలకు నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించిన, ఎరువుల సబ్సిడీకి నిధులు కేటాయింపు లేకపోవడం ప్రభుత్వం అందిస్తున్న ప్రధానమంత్రి ఫసల్ బీమాకు నిధులు కేటాయింపు కోత పెట్టడం వెనుకబడిన రాయలసీమ ప్రాంతానికి విభజన చట్టంలో చెప్పిన విధంగా నిధులు కేటాయింపు లేకపోవడం ప్రధానంగా డ్రిప్ స్ప్రింకర్ల వ్యవసాయ ఉపకరణాలపై జిఎస్టి తగ్గించలేదని పంట రుణాలు కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వార ఇచ్చే పంట రుణాలు 3లక్షల నుండి 5లక్షలకు పెంచుతున్నాం అని చెప్పిన రైతులకు ప్రయోజనం ఉండదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం రైతులను మభ్యపెట్టే మాటలు తృణధాన్యాలను ప్రోత్సహిస్తాం ప్రాధాన్యత కల్పిస్తామని చెప్పడం గోడౌన్స్ నిర్మించడానికి నిధులు కేటాయిస్తామని చెబుతునే ప్రధాన మంత్రి కిసాన్ సన్మాన్ నిధికి నిధులు కోతపెట్టడం అంటే రైతులకు ఏమాత్రం ఆదుకునే పరిస్థితిలో ఈ బడ్జెట్ లేదని విమర్శించారు. కావున ఏదైతే 500 రైతు సంఘాలు కోరుతున్న విధంగా %జ%2ం 50 ఆధారంగా మద్దతు ధరల చట్టం రుణమాఫీ చట్టం చేయాలని పంటల పెట్టుబడి ఖర్చులు తగ్గించుట ఎలాంటి చర్యలు తీసుకోలేదని పిఎం కిసాన్ పంటల బీమాను సవరణచేసి ఉచిత పంటలు భీమాఅమలు చేసి రైతులను ఆదుకోవడానికి శనివారం ప్రవేశ పెట్టిన బడ్జెట్లో సవరణ చేసి ప్రధానమంత్రి కిసాన్ సన్మాన్ నిధి కింద ఇస్తున్న 6000 రూపాయలను కనీసం ఎకరాకు పదివేల రూపాయలు 10 ఎకరాల వరకు ఇచ్చే విధంగా బడ్జెట్ సవరించి రైతులను ఆదుకోవడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జ్ ట్ లో నిధులు కేటాయింపు లేకపోడవంపై రాష్ట్ర ప్రభుత్వం కూడా నిధులు కేటాయింపు లేక పోవడం పట్ల కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని మురళీకృష్ణ గ డిమాండ్ చేశారు.